ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. క్యాంపు కార్యాలయం నుంచి పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రధాన ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్‌గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయశాఖ సూత్రపాయంగా అంగీకరించిందని, మ్యాచింగ్ గ్రాంట్‌తో నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీపురూహూతిక అమ్మవారు, శ్రీకుక్కుటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకొచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమన్నారు.

బీహార్‌లో ఎన్‌డిఎ విజయం పట్ల హర్షం

బీహార్‌లో ఎన్‌డిఎ విజయం పట్ల డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిరపాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని, ఈ విషయం బీహార్ ఎన్నికల ఫలితాలతో రుజువైందని అన్నారు.

రాంకీ ఇన్‌ఫ్రా చేతిలో రూ.9వేల కోట్ల ఆర్డర్లు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ మౌలిక వసతుల కంపెనీ రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేతిలో 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి రూ.9,000 కోట్ల ఆర్డర్లు ఉన్నట్లు వెల్లడించింది. గడిచిన జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి నుంచి రూ.2,085 కోట్ల విలువైన ఆర్డర్లు రావడం ద్వారా ఆర్డర్ బుక్ ఈ స్థాయికి చేరినట్లు ఆ సంస్థ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 75.60 కోట్ల నికర లాభాలను నమోదు చేసినట్లు తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.83 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.527.40 కోట్ల ఆదాయం ఉండగా.. గడిచిన క్యూ2లో రూ.471.60 కోట్లకు పరిమితమైంది.

ధాన్యం దళారుల భోజ్యం

- కఠిన నిబంధనలతో అన్నదాతకు కష్టాలు
- కానరాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

గండేపల్లిలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న దళారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎంత ధాన్యమైనా కొంటాం. లక్ష్యానికి మించి కొనుగోలు చేస్తామంటూ ప్రజాప్రతినిధులు ప్రకటనలు చేస్తున్నప్పటి క్షేత్ర స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదు. వాతావరణ పరిస్థితులు, ప్రభుత్వ నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. కాకినాడ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 1.45 లక్షల మంది రైతులు 1.58 లక్షల ఎకరాలలో వరి సాగు చేశారు. ఏటా ఈ సీజన్‌లో 5.70 లక్షల దిగుబడి వస్తుంది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రాంతాలలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. గండేపల్లిలో 70 శాతానికి పైగా కోతలు పూర్తయ్యాయి. పెదపూడి, సామర్లకోట, యు.కొత్తపల్లి, కరప, ఏలేశ్వరం తదితర మండలాల్లో ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు ఎనిమిది వేల ఎకరాల్లో కోతలు పూర్తయినట్టు అధికారులు చెబుతున్నారు. ఎకరాకు సరాసరి 34 బస్తాల ధాన్యం దిగుబడి వస్తుంది.

అరకొర కొనుగోళ్లు

జిల్లాలో 269 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. గత నెల 22 నుంచి గండేపల్లిలో అధికారికంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. అయితే ఇప్పటి వరకు కేవలం 17 కేంద్రాలలో మాత్రమే కొనుగోళ్లు ప్రారంభించారు. వీటి ద్వారా సుమారు 2,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. ఉదాహరణకు గండేపల్లి మండలంలో సుమారు 7,300 ఎకరాలలో ఈ ఏడాది రైతులు వరిని పండించగా ఇప్పటివరకు 70 శాతం కోతలు పూర్తయ్యాయి. ఈ మండలంలో ఇప్పటి వరకు పది వేల మెట్రిక్ టన్నుల దాన్యం ఉత్పత్తి కాగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు కేవలం 70 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగలిగారు.

ప్రభుత్వ నిబంధనలు

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలంటే ముందు రైతు సేవా కేంద్రానికి వెళ్లి సమాచారం ఇచ్చి కూపన్ తీసుకోవాలి. తరువాత సిబ్బంది వచ్చి నమూనాలు తీసుకుంటారు. 17 శాతం కంటే తేమ ఎక్కువైతే ఆరబెట్టి తీసుకురావాలని సచివాలయ సిబ్బంది సూచిస్తున్నారు. ఇప్పటికే వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. దీని వల్ల రైతులకు నష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకానికి (75 కిలోలు) రూ.1,792, కామన్ రకానికి (75 కిలోలు) రూ. 1,777 ప్రకటించింది. కానీ పలు ప్రాంతాలలో దళారులు రైతుల వద్ద నుంచి 75 కిలోల బస్తాను కేవలం రూ.1200 నుంచి 1400లోపే కొనుగోలు చేస్తున్నారు.

నిబంధనల వల్ల ప్రైవేటుకే...

40 ఎకరాలు సాగు చేయగా ఎకరాకు 35 బస్తాలు దిగుబడి వచ్చింది. తేమ శాతం, ఇతర నిబంధనల వల్ల బస్తా రూ.1400 చొప్పున ప్రైవేటు వ్యాపారులకు విక్రయించాను. ప్రభుత్వం నిబంధనలను సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- గద్దె సతీష్, రైతు, గండేపల్లి.

అడిగిన ధరకు అమ్ముకోవాల్సి వస్తోంది

1.25 సెంట్లకు 50 బస్తాల దిగుబడి వచ్చింది. కొనుగోలు కేంద్రాల సిబ్బంది అందుబాటులో లేరు. ఎవరికి అమ్మాలో తెలియలేదు. చివరకు రూ.1400 చొప్పున ప్రైవేటు వ్యాపారికి అమ్మాను.

- అనిశెట్టి లోపరెడ్డి, రైతు, నాగులాపల్లి, యు.కొత్తపల్లి మండలం.

'యమున' కిడ్నీ ఏమైనట్లు..?

- బెంగళూరు డాక్టర్ దొరికితేనే కేసు పురోగతి
- రెండు బృందాలతో గాలిస్తున్న పోలీసులు

యమున (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కిడ్నీ రాకెట్ దురాగతంతో ప్రాణాలు కోల్పోయిన యమునకు ఎడమవైపు కిడ్నీ లేదని పోస్టుమార్టం నివేదికలో వైద్యులు తేటతెల్లం చేశారు. అయితే ఆ కిడ్నీ ఏమైందనేది పోలీసులకు కూడా అంతుచిక్కడం లేదు. బెంగళూరుకు చెందిన ఓ యూరాలజీ డాక్టర్ మదనపల్లెకు వచ్చి గ్లోబల్ హాస్పిటల్‌లో యమునకు కిడ్నీ ఆపరేషన్ చేసి కిడ్నీని తొలగించాడని పోలీసులు చెబుతున్నారు. ఆ కిడ్నీ గోవాకు చెందిన రంజన్ నాయక్‌తో బేరం కుదుర్చుకున్నట్లు సమాచారం. అయితే కిడ్నీ ఆపరేషన్ చేసిన డాక్టర్ పరారీలో ఉండడంతో ఆ కిడ్నీ విక్రయించారా? బెంగళూరులోనే ఎవరికైనా అమర్చారా? గోవాకు పంపారా?లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కిడ్నీ ఎవరికి చేర వేశారన్నది బెంగళూరు డాక్టర్ దొరికితేనే తెలుస్తుందని పోలీసులు చెబుతున్నారు. పరారీలో ఉన్న అతని కోసం రెండు బృందాలు గాలిస్తున్నాయని, త్వరలోనే పట్టుకుంటామని మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర తెలిపారు. కాగా, కిడ్నీ రాకెట్ కేసులో ఉన్న డాక్టర్ ఆంజనేయులు, టెక్నీషియన్లు బాలరంగడు, మెహరాజ్, పద్మ, సత్య, సూరిబాబులను డిఎస్‌పి కార్యాలయంలో విచారిస్తున్నారు.

ఆధారాలు చెరిపేసిన గ్లోబల్ ఆస్పత్రి యాజమాన్యం

గ్లోబల్ ఆస్పత్రి ముందు, లోపల వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి కెమెరాల డేటాను తొలగించి ఆధారాలు తారుమారు చేశారు. పోలీసులు ఆస్పత్రిలోని సిసి కెమెరాల పుటేజీలకు సంబంధించిన హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నా, వారికి డేటా డిలీట్ అని రావడంతో విస్తుపోయినట్లు తెలుస్తోంది.

పోలీసుల దర్యాప్తు తీరుపై విమర్శలు

కిడ్నీ రాకెట్‌లోని మూలను పట్టుకోవడానికి పోలీసులు బృందాలుగా ఏర్పడి, ఒకవైపు దర్యాప్తు కొనసాగిస్తూ అనుమానితులను అదుపులోకి తీసుకున్నారన్న సమాచారం. అయితే ఇప్పటికే ఆధారాలు చెరిపేసిన కిడ్నీ రాకెట్‌లోని బృందం బాగోతం బయటపడినప్పటికీ ఆ ఆస్పత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహా అందులో పనిచేస్తున్న వైద్య బృందం డాక్టర్ అవినాష్, డాక్టర్ శాశ్వతిలపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడంతో పోలీసుల దర్యాప్తు తీరుపై పలు విమర్శలు వస్తున్నాయి.

అల్లవరం మండలంలో పర్యటిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం బృందం

ఆక్రమణలో ప్రభుత్వ భూములు, కొబ్బరి చెట్లు

- ఫలసాయం అనుభవిస్తున్న భూస్వాములు
- ఎపి వ్యకాస సర్వేలో వెల్లడి
- భూములు, చెట్ల కోసం పేదలు ఉద్యమించాలి : దడాల సుబ్బారావు

ప్రజాశక్తి - అమలాపురం: ఎపి వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక, గోడి, దేవగుప్తం, తూర్పులంక, గోడితిప్ప, సిరిగట్లపాలెంలో ప్రభుత్వ భూముల్లోని కొబ్బరి చెట్లపై సర్వే నిర్వహించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సర్వేలో ఆశ్చర్యకరమైన అంశాలు బయట పడ్డాయని పేర్కొన్నారు. కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు గోడిలంక గ్రామంలో సమాచార హక్కు చట్టం ప్రకారం ఏయే భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయనే సమాచారం తీసుకున్నట్టు తెలిపారు. దీని ప్రకారం ఒక్క గోడిలంకలోనే సుమారు 60 ఎకరాలు పైబడి వివిధ ప్రభుత్వ భూములు ఉన్నట్టు తేలిందన్నారు. ఈ భూములు అగ్రకుల భూస్వాముల చేతుల్లో ఉన్నాయని, వీటి ఫలసాయము కూడా వారే అనుభవిస్తున్నారని తెలిపారు. సర్వే బృందం ఆయా గ్రామాల్లోని దళిత నాయకులతో వ్యవసాయ కార్మికులు నాయకులతో మాట్లాడినప్పుడు వారిలో నూతన చైతన్యం కనబడుతోందని తెలిపారు. రాజకీయాలు, కులాలతో నిమిత్తం లేకుండా పేదలందరినీ ఐక్యం చేసి కొబ్బరి చెట్ల పంపిణీకి పూనుకోవాలని తీర్మానించినట్టు తెలిపారు. ఈ సర్వేలో ఆయా గ్రామాల ప్రజలు వెల్లడించిన ప్రకారం.. సుమారు ఒక్కో గ్రామంలో మూడు వేల నుండి నాలుగు వేల కొబ్బరి చెట్లు ఆక్రమంగా, చట్టవిరుద్ధంగా భూస్వాముల చేతిలో ఉన్నట్టు తేలిందని పేరేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, పేదల హక్కులను కాలరాస్తున్న ఈ దోపిడీని తక్షణమే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఉన్న ఈ కొబ్బరి చెట్లను తక్షణమే స్వాధీనం చేసుకుని, పేద కుటుంబాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జీవనోపాధి కల్పించేందుకు ఒక్కో పేద కుటుంబానికి కనీసం పది కొబ్బరి చెట్లను కేటాయించాలని కోరారు.

సర్వే అనంతరం అల్లవరం మండల కేంద్రంలో ఒక పెద్ద సభ జరిపి ఆ సభలో తీర్మానం చేసి అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. ఈ సర్వేలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త : ఎస్‌బిఐ కార్డ్

న్యూఢిల్లీ : అన్ని రకాల ఆర్థిక లావాదేవీలలో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బిఐ కార్డ్ సూచించింది. అదే విదంగా ధైర్యంగా, భద్రంగా షాపింగ్ చేయడానికి కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించింది. అంతర్జాతీయ మోసాల అవగాహనా వారోత్సవం సందర్భంగా ఎస్‌బిఐ కార్డ్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఎప్పుడూ అధికారిక బ్రాండ్ వెబ్‌సైట్లు లేదా విశ్వసనీయమైన మార్కెట్‌ప్లేస్‌లలో మాత్రమే కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించింది.. సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్‌ల ద్వారా వచ్చే నకిలీ వెబ్‌సైట్ల ర్యాండమ్ లింకులు లేదా అటాచ్మెంట్‌లపై క్లిక్ చేయవద్దని హెచ్చరించింది.

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
KAKINADA MUNICIPAL CORPORATION
Request for Proposal (RFP) - Offline Tenders

Roc. No.949/2015/E2 **Dt: 13-11-2025**

Kakinada Municipal Corporation invites offline tender **Request for proposal from interested Agencies / Firms / Companies / Individuals for "Operation, Maintenance & Management of Municipal Tennis Court located at Sri Vidya Colony Gudarigunta in Kakinada for a period of Three years on Lease Agreement".**

Interested agencies who having financial capability and technical competency to perform this assignment may offer their bid and the detailed Request for Proposal (RFP) document can be obtained from the O/o. Superintending Engineer, Kakinada Municipal Corporation by paying Rs. 10,000/- which is non-refundable in the form of DD drawn in favor of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Kakinada.

RFP issue Start Date and Time	:	17-11-2025, 11.00 AM
RFP issue End Date and Time	:	01-12-2025 upto 5.00 PM
RFP document receiving Date and Time	:	02-12-2025 upto 5.00 PM
Opening of Technical Bids Date and Time	:	03-12-2025 at 11.00 AM

For any Queries Contact: O/o. Superintending Engineer, Kakinada Municipal Corporation in woking hours.
Mobile No: 9849906516, Mail: kmcengineeringsection@gmail.com

Sd/- **COMMISSIONER** (FAC)
MUNICIPAL CORPORATION, KAKINADA

విశాఖ రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

- సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో: విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటయ్యే దక్షిణ కోస్ట్ రైల్వే జోన్‌కు జోన్ గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎస్ శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త జోన్‌కు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని రైల్వే బోర్డును కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలన్నారు. నోటిఫికేషన్ కోసం సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని విజ్ఞప్తి చేశారు. అధికారిక గెజిట్ లేకుండానే జిఎంను నియమించారని, ఫలితంగా నాలుగు డివిజన్లు (విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, విశాఖపట్నం) రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షించే పరిపాలనా అధికారులు లేరని, కొత్త జోన్ కోసం అధికారులను నియమించే ప్రక్రియ ఆలస్యమవుతుందని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE (SENIOR DIVISION) ADONI
I.P.No.1/2025

Between:
A.Chinna Veeresh S/o Abburam Eranna, Hindu, Aged about 38 years, r/o H.No.4/21, Yerigeri village, Kowthalam Mandalam in Kurnool District. ... PETITIONER

Vs

1.Bajaj Finance Service Ltd., Reptd. by its Branch Manager, D.No.21/143/70/B, 1st Floor, Bank of India, Opp. Royal Function Hall, Adoni-518301
2. Shriram Finance Ltd., Reptd. by its Branch Manager, Near Area Hospital Adoni, 518301.
3. Paytm Office, INDWELL SQUARE, 3rd Cross Road, Auto Nagar, Vijayawada-520007.
RESPONDENTS

GENERAL NOTICE

Whereas the above named Petitioner filed Insolvency Petition under Section 10 of the Provincial Insolvency Act to declare the Petitioner as insolvent. Hence Respondents (or) anybody has got any objection with regard to the above Insolvency Petition is hereby requested to appear before this Hon'ble Court on 21.11.2025 at 10.30 A.M, and answer the said Petition before this Hon'ble Court, otherwise the Petition will be decided exparte.

//By Court Order//

H.NAGARAJU,
ADVOCATE, ADONI

VSF PROJECTS LIMITED
CIN : L05005AP1992PLC014326
Registered Office: Anakalapatur Village, Chillakur Mandal, Tirupathi District, Andhra Pradesh, India, 524101
E-mail: vsfprojectsltd91@gmail.com ; **Website:** https://www.vsfproject.com/ ; **Ph:** 040-23548694

UNAUDITED FINANCIAL RESULTS
FOR THE QUARTER AND HALF YEAR ENDED, SEPTEMBER 30, 2025

In compliance with Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Listing Regulations"), the Unaudited Standalone Financial Results of VSF Projects Limited ("the Company") for the quarter and half year ended September 30, 2025 ("Financial Results") were reviewed by the Audit Committee and subsequently approved by the Board of Directors of the Company at their respective Meetings held on November 13,2025. VDP & Co, Chartered Accountants, Statutory Auditors of the Company have issued the limited review report.

The Financial Results along with the limited review report are available on the website of Stock Exchanges at www.bseindia.com and also on the Company's webpage **https://www.vsfproject.com/**.

In compliance with Regulation 47 of the Listing Regulations, we hereby notify that the same can also be accessed by scanning the following Quick Response (QR) code:

Place: Hyderabad
Date: November 14, 2025

for **VSF Projects Limited**
Sd/-
Bobba Narayana Murthy
Managing Director
(DIN: 00073068)

బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి బ్రాంచి
18-1-24, విష్ణువి టవర్స్, కెటి రోడ్డు, తిరుపతి జిల్లా-517501, ఫోన్: +91 877-2220398

గడువు మించి బాకీ ఉన్న లాకర్ అద్దె చెల్లింపు కోసం నోటీసు

వ. నెం.	లాకర్ హోల్డర్ యొక్క పేరు	లాకర్ నెంబర్	చిరునామా	లాకర్ అద్దె గడువు మీరిన బకాయి	పంపిన నోటీసులు వివరములు	గడువు మీరిన బకాయి తేది
1	2	3	4	5	6	7
1	అక్కినపల్లి సరళ	456	భర్త: ఎ.గోవిందరావు, 154/3, ఫస్ట్ లెఫ్ట్ క్రాస్, రామచంద్ర నగర్, తిరుపతి, ఎపి-517501	రూ. 22,800/-	12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	24-07-2018
2	1. గూడూరు సుధాకర్ 2. గూడూరు నందిని	106	డి.నెం.248, ప్రకాశం రోడ్డు, తిరుపతి, ఎపి-517501	రూ. 8,400/-	12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	31-03-2020
3	జెబి రాజారావు	78	248, నడముని స్ట్రీట్, తిరుపతి, ఎపి-517501	రూ. 9,000/-	12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	20-06-2020
4	ఫాతిమా బేగం	256	హెచ్.నెం.06-08-971, N.G.O.s కాలనీ, తిరుపతి, ఎపి-517501	రూ. 9,000/-	12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	30-10-2020
5	1. కె.ప్రకాష్ 2. కె.అంబికా	323	డి.నెం.19-13-103/P407, పద్మావతీ నిలయం, నారాయణపురం, తిరుపతి, ఎపి-517501	రూ. 6,000/-	13-10-2022 12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	27-11-2021
6	1. పియస్ సుధాకర్ 2. వి.శ్రీదేవి	127	29-7-50/1, విష్ణువర్ధన రావు స్ట్రీట్, సూర్యారావుపేట, ఎపి-520002	రూ. 8,400/-	12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	18-05-2022
7	బీబీ అయేషా షేక్	65	తండ్రి: ఆలీ మొహమ్మద్ ఆలీ, 254, అనంత వీధి, సరోజినీదేవి రోడ్డు, తిరుపతి, ఎపి-517501	రూ. 6,000/-	12-04-2023 26-04-2023 15-05-2023 17-10-2025	28-07-2022

"పైన పేర్కొన్న లాకరు ఖాతాదారులు **బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి బ్రాంచ్‌లో** లాకర్లను వినియోగిస్తున్నారు. దిగువ పట్టికలోని కాలమ్ 6 లో పేర్కొన్న తేదీలలో గడువు మీరిన లాకర్ అద్దె చెల్లింపుకు సంబంధించి మేము వివిధ సమాచారాలను పంపడం జరిగినది. అయినప్పటికీ మీరు లాకర్ అద్దె బకాయిను చెల్లించలేదు. లాకర్ ఖాతాదారు లందరూ ఈ నోటిఫికేషన్‌ను ప్రచురించిన 15 రోజులలోపు పైన పట్టికలోని కాలమ్ నెం.5 లో పేర్కొన్న గడువు మీరిన లాకర్ అద్దెను చెల్లించవలిసినదిగా మరోకసారి సూచించడమైనది. చెల్లించని పక్షంలో వారి (లాకర్ ఖాతాదారులు) ఖర్చులు మరియు ఛార్జీలుతో పూర్తిగా వారి రిస్క్ మరియు బాధ్యతతో ఈ ప్రచురణ / నోటీసు తేది నుండి 15 రోజుల తర్వాత బ్యాంక్ లాకర్‌ను తెరుస్తుందని తెలియజేయడమైనది."

తేది: 13-11-2025, ప్రదేశం: తిరుపతి **సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్)
(గతంలో పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
నమోదిత కార్యాలయ చిరునామా : నమోదిత కార్యాలయ చిరునామా : యూనిట్ నం.601, 6వ అంతస్తు పిరమల్ అమితీ భవనం, పిరమల్ ఆస్తా కార్పోరేట్ పార్క్, కామని జంక్షన్, ఫ్లైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్ (డెస్ట్), ముంబై-400 070.
CIN: L65910MH1984PLC032639, Web Side:- www.piramalfinance.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుతూ సెక్యూరిటీజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. దిగువసంతకందారు అయిన పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎఫ్ఎల్) (గతంలో పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద. సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 3తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13 (12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి పేర్కొన్న చట్టం సెక్షన్ 13 (2) క్రింద దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు "సదరు రుణగ్రహీత"), ఇక్కడ పేర్కొనబడిన మొత్తాన్ని చెల్లించుటకు పిలుస్తూ డిమాండ్ నోటీసు/లు జారీ చేయడమైనది. పై దానికి అనుసంధానంగా, ఈ నోటీసు ప్రచురణ వెలువడిన 60 రోజులలోగా పిఎఫ్ఎల్‌కు చెల్లించవలెనని రుణగ్రహీతకు కోరుతూ మరొక సారి నోటీసు ఇవ్వడమైనది, మొత్తం రూపాయలు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన తేది వరకు తేదీలు దిగువ పేర్కొనబడినవి మరియు/లేదా రుణగ్రహీతలు చెప్పిన అన్నింటిని అమలు చేయుటకు ఇతర దాక్యుమెంట్‌లు/వ్రాతలతో చదువుతూ లోను అగ్రిమెంట్ క్రింద చెల్లించవలెనని అంగీకరించడమైనది. లోను తిరిగి చెల్లించుటకు సెక్యూరిటీగా పెట్టినవి, సదరు రుణగ్రహీత(లు) పిఎఫ్ఎల్‌కు తాకట్టుపెట్టిన ఆస్తులు దిగువ ఇవ్వడమైనది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు ఎన్‌పిఎ తేదితో మొత్తం	సెక్యూర్డ్ అస్సెట్ (స్థిరాస్తి) వివరణ
(చిత్తూరు శాఖ యొక్క ఎల్‌సి నెం.BLSA0000C811) ఎస్ గణేశ్వర్ రెడ్డి (రుణగ్రహీత), (ప్రమీళ (సహ-రుణగ్రహీత1) లోకేశ్వరా వి (సహ-రుణగ్రహీత2)	29.10.2025/రూ.30,72,951/- (ముప్పై లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) ఎన్‌పిఎ (03-10-2025)	చిత్తూరు జిల్లా-చిత్తూరు ఉప-జిల్లా-చిత్తూరు మండలం-చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ - నం.72, చిత్తూరు గ్రామం ఖాతాలు-సర్కార్ నంజా ఎస్‌మై.నం.275-6-ప్లాట్ నం.26, చిత్తూరు పట్టణం-రామ్‌నగర్ కాలని-మునిసిపల్ డోర్.నం.28-297 మూల్యాంకనం నం.1008001227 - ఆర్.సి.సి ఇల్లు మరియు ఖాళీ స్థలం

సదరు రుణగ్రహీతలు పిఎఫ్ఎల్‌కు మొత్తాన్ని చెల్లించలేకపోతే, పిఎఫ్ఎల్ వారు సెక్షన్ 13(4) చట్టం క్రింద పై సెక్యూర్డ్ ఎస్సెట్స్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకొనబడుతాయి మరియు వర్తింపబడు నియమాలు, సంబంధిత పేర్కొన్న రుణగ్రహీతలు ఖర్చులు మరియు పర్యావసనాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సదరు రుణగ్రహీతలు చట్టం క్రింద సదరు ఆస్తులను, అమ్మడంగాని, లీజుకు గాని లేదా పిఎఫ్ఎల్‌కు ముందుగా తెలియకుండా బదిలి చేయుట నుండి నిషేధించబడ్డారు. ఎవరైన వ్యక్తి చెప్పిన తయారు చేయబడిన చట్టం లేదా నియామాలు క్రింద నేరానికి పాల్పడిన లేదా ఉల్లంఘించిన వారికి చట్టబద్ధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడతాయి.

తేది : 15-11-2025 **సం/- (అధీకృత అధికారి)**
ప్రదేశం : చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ **పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్**

BGR ENERGY SYSTEMS LIMITED
E-4, Pannaamgadu Industrial Estate, Ramapuram Post, Tada Mandalam, Tirupathi District, Andhra Pradesh
Pin Code 524401. Phone: 91 44 27948249. Corporate Identity Number